


Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 576 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర 04 మంగళవారం నవంబర్ 2025 పేజీలు : 4 వెల : అమూల్యం

## ప్రముఖ ఆలయాల్లో భక్తుల భద్రత...

# సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి



- కార్తీక మాసం రద్దీకి తగిన విధంగా ఏర్పాట్లు అవసరం
- ప్రముఖ క్షేత్రాలు అన్నవరం, పాదగయ పిఠాపురం, పంచారామం సామర్లకోటతోపాటు ఇతర ఆలయాల్లో ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించండి
-దేవాదాయ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలి
- భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లు నిర్వహించాలి
- కాకినాడ జిల్లా యంత్రాంగానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు

2

మంగళగిరి, సింహగర్జన సంపాదకుడు డా సునీల్ కుమార్ యాండ్ర, నవంబర్ 03 : పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో కాకినాడ జిల్లా పరిధిలోని ప్రముఖ క్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, భద్రతాపరమైన అంశాలపై తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా భక్తులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. కాకినాడ జిల్లా పరిధిలో ప్రముఖ శైవ క్షేత్రాలయిన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీ పాదగయ, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలతోపాటు పలు ప్రధాన ఆలయాల్లో కార్తీక మాసంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది

## చేవెళ్ల బస్సు ప్రమాదంలో

# టీచర్ నరకయాతన

- టిప్పర్ లోని కంకర మొత్తం బస్సులోకి - నడుములోతు కంకరలో ఇరుక్కున్న టీచర్

- జేసీబీతో వెలికి తీసి ఆసుపత్రికి తరలించిన రెస్క్యూ టీమ్



చేవెళ్ల, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 03 : చేవెళ్లలో సోమవారం ఉదయం జరిగిన ఘోర ప్రమాదంలో పలువురు ప్రయాణికులు నరకయాతన అనుభవించారు. టిప్పర్ లోని కంకర మొత్తం బస్సులోని ప్రయాణికులపై పడింది. కంకరలో ఇరుక్కుని బయటకు రాలేక ప్రయాణికులు ఆర్తనాదాలు చేయడం స్థానికులను కంటతడి పెట్టించింది. తోల్కట్టలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మ్యాథ్స్ కాంట్రాక్ట్ టీచర్‌గా పనిచేస్తున్న జయసుధతో పాటు మరికొందరు నడుములోతు కంకరలో ఇరుక్కుని బయటకు రాలేకపోయారు. జయసుధకు కాళ్లు వాచిపోవడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌కు తరలించారు. కేరెల్లి గ్రామానికి చెందిన జయసుధ వికారాబాద్‌లో బస్సు ఎక్కారు. ఆమెతో పాటు మరో నలుగురు ఉపాధ్యాయులూ అదే బస్సులో రావాల్సింది. ఆలస్యంగా రావడంతో వారు ఈ బస్సును అందుకోలేకపోయారు. వేరే బస్సులో బయలుదేరడంతో వారంతా ప్రమాదం తప్పించుకున్నారు

## గృహిణుల సేవలు

# వెలకట్టలేనివి

- ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ
- కేవీఎస్ సిద్ధార్థ కాలేజీలో ఘనంగా 'జాతీయ గృహిణుల దినోత్సవం'




2

# ప్రజాసేవ చేయడంలోనే నాకు సంతృప్తి ఉంది

**- జనసేన నాయకుడు మచ్చా గంగాధర్ (ఎంజిఆర్)**

కాకినాడ, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 03 : జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ ఆశయాల మేరకు కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ స్ఫూర్తితో జనసేన సీనియర్ నాయకుడు మచ్చా గంగాధర్ (ఎంజిఆర్) నిత్యం ప్రజా సేవ చేస్తూ ఉన్నారు. కాకినాడ పట్టణంలో జగన్నాధపురంలోని 15వ డివిజన్ కి చెందిన వాడ్రేవు దుర్గాప్రసాద్ మృతి చెందారని విషయం తెలుసుకున్న జనసేన సీనియర్ నాయకుడు మచ్చా గంగాధర్ (ఎంజిఆర్) వారి కుటుంబ సభ్యులను సోమవారం కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి ఆకస్మికంగా చనిపోవడంతో వారి కుటుంబానికి తన వంతు సహాయంగా రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యవసర వస్తువులను అందజేశారు. ఇప్పటి వరకు 303 మందికి ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు జనసేన సీనియర్ నాయకుడు మచ్చా గంగాధర్ (ఎంజిఆర్) తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేయడంలోనే తనకు సంతృప్తి ఉందని, నిత్యం ప్రజలకు సేవ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిందుకు తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.నూకరాజు, పి.బత్తిరాజు, వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ వీర మహిళలు బంటు లీల, సుజాత, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

**- చేవెళ్ళ బస్సు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం**

తెలంగాణ రాష్ట్రం చేవెళ్ళ దగ్గర సోమవారం ఉదయం చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సును కంకర లారీ ఢీ కొట్టడంతో 24మంది మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మచ్చా గంగాధర్ (ఎంజిఆర్) అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించి వారందరూ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నానని తెలిపారు



## 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి

# ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

మంగళగిరి, సింహగర్జన

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతున్నారు. ఈ పర్యటనలో భాగంగా, ఆయన లండన్‌లోని అతిపెద్ద విద్యుత్ సరఫరా సంస్థ అయిన ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టాలని వారిని ఆహ్వానించారు.




2

# ఈ కక్ష సాధింపు నారా వారి కొత్త చట్టంలా మారింది: సజ్జల

-కూటమి ప్రభుత్వం ఆర్గనైజ్డ్ క్రైమ్‌కు పాల్పడుతోందన్న సజ్జల

-జోగి రమేశ్ అరెస్ట్‌తో ప్రభుత్వ వికృత చేష్టలు పరాకాష్టకు చేరాయని మండిపాటు

-నకిలీ మద్యం కేసులో టీడీపీ నేత పాత్రపై ఆధారాలున్నాయని వ్యాఖ్య



2



సింహగర్జన
www.simhagarjana.com



# ఈ కక్ష సాధింపు నారా వారి కొత్త చట్టంలా మారింది

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 'ప్రభుత్వం' అనే పదానికే అర్థం మారిపోయిందని, ప్రభుత్వమే వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతోందని వైసీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి కానీ, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యవస్థలను గాలికి వదిలేసి ప్రత్యర్థులపై కక్ష సాధింపులకు దిగుతోందని ఆరోపించారు. మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్ట్‌తో వీరి వికృత చేష్టలు పరాకాష్ఠకు చేరాయని ఆయన విమర్శించారు.నకిలీ మద్యం కేసు వ్యవహారంపై సజ్జల మాట్లాడుతూ, ఈ వ్యవహారంలో టీడీపీ నేత జయచంద్రారెడ్డి పాత్ర స్పష్టంగా కనిపిస్తోందని, అందుకు తగిన ఆధారాలున్నాయని తెలిపారు. జయచంద్రారెడ్డి మనుషులే నకిలీ మద్యం ఫ్యాక్టరీలు నడిపి, వారి షాపుల్లోనే అమ్ముతున్నారని ఆరోపించారు. ఆయనకు ఆఫ్రికాలో వ్యాపారాలు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లోనూ స్పష్టంగా పేర్కొన్నారని గుర్తుచేశారు. ఇంత స్పష్టంగా ఆధారాలున్నా, వాస్తవాలను పక్కనపెట్టి వైసీపీ నేతలపై నెపం మోపడానికి జోగి రమేశ్‌ను అసంబద్ధంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు.కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైసీపీ నేతలు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు పెరిగిపోయాయని సజ్జల ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ గ్రూపుల గొడవల్లో జరిగిన జంట హత్యల కేసును తమ పార్టీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులపై పెట్టారని అన్నారు. తునిలో మైనర్ బాలికపై టీడీపీ నేత అత్యాచారం చేస్తే, సంబంధం లేని వైసీపీ కార్యకర్తలను పోలీస్ స్టేషన్లకు పిలిచి వేధిస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియా కేసులో గంజాయి పెట్టి అరెస్ట్ చేస్తే హైకోర్టు కూడా ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిందని గుర్తుచేశారు.రాష్ట్రంలో లోకేశ్ 'రెడ్ బుక్' పాలన నడుస్తోందని, ఆయన నేతృత్వంలో విధ్వంసకర పాలన సాగిస్తున్నారని సజ్జల విమర్శించారు. "ప్రతిపక్షం గొంతు వినిపించకూడదనే ఉద్దేశంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కేవలం వాంగ్మూలాల ఆధారంగా వైసీపీ నేతలను అరెస్ట్ చేసి జైళ్లలో పెడుతున్నారు. కక్ష సాధింపే 'నారా వారి కొత్త చట్టం'లా మారింది" అని ఆయన వ్యాఖ్యానించారు. జోగి రమేశ్ ఇంట్లో పెన్‌డ్రైవ్‌లు, హార్డ్ డిస్క్‌లు దొరికాయంటూ చట్టాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నారని, నేరం చేయకపోయినా తమ నేతలు శిక్షకు గురవుతున్నారని అన్నారు. ఇన్ని జరుగుతున్నా రాష్ట్రంలో నకిలీ మద్యం అమ్మకాలు మాత్రం ఆగడం లేదని సజ్జల విమర్శించారు.

## జి.సిగడాం మండలం జనసేన పార్టీ పంచాయతీ నాయకులతో భేటీ అయినా ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డా విశ్వక్సేన్ .

ఎచ్చెర్ల సింహగర్జన ప్రతినిధ్, నవంబర్ 03
పంచాయతీ,గ్రామస్థాయిలో జనసేన పార్టీ బలోపేతం కు మనం కృషి చేయాలి.
స్థానిక సంస్థ ఎన్నికల్లో మనకు వచ్చే షేర్ లో బలంగా నిలబడి, గెలిపించుకోవాలి.
కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించే విధంగా అడుగులు వేయాలి.
గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను నా దృష్టికి తీసుకురండి. అధికారలతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేద్దాం.
కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా మన పార్టీ నాయకులు తోడవ్వాలి.
అధినేత చెప్పే సూచనలు,సలహాలు మనం తప్పకుండా పాటించాలి.
కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేసే బాధ్యత మనపై ఉందని తెలిపారు.
- పంచాయతీ రాజ్ శాఖా లో,గ్రామీణాభివృద్ధి %డ% గ్రామీణ నీటి సరఫరా శాఖలో జరిగే అభివృద్ధిని గ్రామస్థాయిలో పూర్తిగా తెలియజేసే బాధ్యత మన జన సైనికులదే.
- జనసైనికులే పార్టీకి అత్యంత బలం.



జి.సిగడాం మండలంలో ఉన్న పంచాయతీ జనసేన నాయకులతో ఒక్కొక్కరితో మాట్లాడి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ అన్ని తెలుసుకున్న తర్వాత మీ నాయకత్వాన్ని పెంచే బాధ్యత నాది , మీరు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించే విధంగా మనం కృషి చేద్దాం. ఎచ్చెర్ల నియోజవర్గంలో నాలుగు మండలాల్లో నెలకొకసారి మండల మీటింగ్ నిర్వహించి, మనం ఇలా రౌండ్ సమావేశాల్లో చర్చించుకుందాం. అలాగే ఈ వరుస మూడు రోజుల్లో మిగతా మూడు లావేరు , ఎచ్చెర్ల, రణస్థలం మండలాల్లో మండల స్థాయి మీటింగ్ నిర్వహిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.సిగడాం మండల పార్టీ అధ్యక్షులు మీసాల రవికుమార్ , పొగిరి అప్పలనాయుడు , %ూవీజ% డైరెక్టర్ చిరంజీవి ,%ూాజూ% డైరెక్టర్ సందీప్ విక్రమ్ , పైల శివ, వేణు, సతీష్ అలాగే జనసేన నాయకులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి జోగి రమేష్ అసలు సూత్రధారి.. -రాష్ట్ర మంత్రి సత్యప్రసాద్

రేపల్లె...సింహగర్జన ప్రతినిధి, 3 11 25
రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ సూత్రధారి మాజీ మంత్రి జోగి రమేష్ అయితే పాత్రధారి అద్దేపల్లి జనార్ధన్ రావు ముఠా అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.. సోమవారం రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ లో మంత్రి మాట్లాడుతూ నేరస్తులకు కులాలు ఉండవని వారు కుల ద్రోహులని పెట్టారు ఎన్నో ఆధారాలు జోగి రమేష్ పాత్రను స్పష్టంగా రుజువు చేస్తున్నప్పటికీ ఆయన్ను వైకాపా నుంచి జగన్ ఎందుకు సస్పెండ్ చేయలేదు? అని ప్రశ్నించారు. ఇద్దరు తోడు దొంగలు కావడంతో వలననే సస్పెండ్ చేయలేదని మంత్రి ప్రస్తావించారు... న్యాయ స్థానాల్లో ఆధారాలు నిలబడతాయి కానీ జోగి చేస్తున్న ప్రమాణాలు సవాళ్లు.. కావని మంత్రి సత్య ప్రసాద్ స్పష్టం చేశారు అనంతరం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించారు....

## బాధిత కుటుంబానికి మేమున్నామని భరోసానిస్తూ పదివేల రూపాయలు వితరణ



వి. ఆర్. పురం.నవంబర్ 3 సింహగర్జన ప్రతినిధి,
అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రాజుపేట కాలనీ గ్రామానికి చెందిన గంపల రఘు కుమార్ ఇటీవల ప్రమాదానికి గురై అకాల మరణం చెందటం పాఠకులకు విధితమే. మృతుని స్నేహితులు (క్లాస్మేట్స్) రఘు కుమార్ తండ్రి అయిన వెంకటేశ్వర్లు దుఃఖంలో ఉన్నాడని మేమున్నాము అని భరోసానిస్తూ పదివేల రూపాయలు సోమవారం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రాంబాబు కడుపు రాజు బావి చంద్రశేఖర్ ఎస్కే రహీం సిహెచ్ రోషారావు పాయం రాజారావు బి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తీర ప్రాంత గ్రామమైన మొల్ల గుంట గ్రామ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి .





రేపల్లె.. సింహగర్జన ప్రతినిధి, . 3 11 25
బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం: రేపల్లె మండలం మోళ్ళగుంట గ్రామం యొక్క సమస్యలు గురించి భారతీయజనతా పార్టీ సీనియర్ నాయకులు పిన్ని. సాంబశివరావు కలెక్టర్ తో మాట్లాడడం జరిగింది
గ్రామానికి త్రాగునీరు , మురికి కాలువ సదుపాయం, వైద్య సదుపాయం, మత్స్యకార భరోసా, నిరుపేదల ఇళ్ల స్థలములు గురించి మాట్లాడారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి పథకం గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబానికి వచ్చేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సాంబశివరావు కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పి రవిచంద్రరావు ఎస్.రాజు పిన్ని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు....

## భామిని మండలంలో టీడీపీ కార్యకర్త పై దాడి కేసులో ముగ్గురు అరెస్ట్.. 14 రోజుల రిమాండ్

పార్వతీపురం మన్యం జిల్లా :పాలకొండ నియోజకవర్గం :
భామిని సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 03 భామిని మండలం లోని సొలికిరి గ్రామంలో ఇటీవల టిడిపి కార్యకర్త బర్ల ఆనందరావు పై జరిగిన దాడి కేసులో బత్తిలి పోలీసులు దాడికి పాల్పడిన కొత్తకోట గోవిందరావు, వేణమ్మ, కొత్తకోట వెంకటరావుల పై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు యస్ఐ బి అప్పారావు తెలిపారు. అయితే ముద్దాయిలను కొత్తూరు కోర్టు లో ప్రవేశపెట్టగా వారికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు. అలాగే రిమాండ్ ఖైదీలను అంపోలు జైలుకు పంపినట్లు ఎస్సై బి. అప్పారావు తెలిపారు.



## ప్రముఖ ఆలయాల్లో భక్తుల భద్రత... సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి

.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులకు పుణ్య క్షేత్రాలు, దేవాలయాలలో ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కాశీబుగ్గ ఘటన నేపథ్యంలో దేవాదాయ శాఖ ఆలయాల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రసిద్ధ క్షేత్రాలతోపాటు ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నిర్వహణలో ఎన్ని ఆలయాలు ఉన్నాయో దేవాదాయ శాఖ అధికారులు నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తక్షణమే అందించాలి. అక్కడ కూడా రద్దీ విషయమై పర్యవేక్షణ చేయాలి. ఈ నెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆ తరవాతి రోజు ఉండే రద్దీని అంచనా వేసుకోవాలి. ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో భక్తుల సంఖ్య ఊహించని విధంగా పెరుగుతోంది. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి. భక్తుల రద్దీకి తగిన విధంగా ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్ల నిర్వహణ ఉండాలి. క్యూ లైన్లపైనా, ఆలయ పరిసరాల్లోనూ సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. భక్తుల రద్దీకి తగిన విధంగా తాత్కాలిక మరుగు దొడ్లు ఏర్పాటు చేయడం, చెత్త పేరుకుపోకుండా పారిశుధ్య నిర్వహణను స్థానిక సంస్థల యంత్రాంగం చేపట్టాలి. భక్తుల రద్దీకి తగిన విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలి. రద్దీ సమయాల్లో ఆయా క్షేత్రాల మీదుగా వెళ్లే జాతీయ రహదారులపై వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకోవాలి. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ఆలయాల దగ్గర మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలి అన్నారు.

## గృహిణుల సేవలు వెలకట్టలేనివి

విజయవాడ, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 03 :
ప్రతీ క్షణం జీవితాన్ని తన కుటుంబం కోసమే ఖర్చు పెడుతూ తాను వెలుగుతూ, కరిగిపోతున్న గృహిణుల త్యాగం కొలవలేమని.. వారి సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. విజయవాడలోని కేవీఎస్ సిద్ధార్థ ఫార్మాస్యూటికల్ కళాశాలలో సోమవారం 'జాతీయ గృహిణుల దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. మార్పు ట్రస్టు, మహిళా స్టడీసెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహిణులు వంటింటికే పరిమితం అనే భావన నుంచి బయటపడి. వారి శ్రమలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కష్టసుఖాల్లో చేదోడువాదోడుగా ఉంటూ సమాన అవకాశాలు, హక్కులు కల్పించాలన్నారు. ఇంటి వాతావరణంలో తల్లులు తమ పిల్లల్ని పెంచేటప్పుడు అమ్మాయిలను, అబ్బాయిలను లింగ ఆధారంగా అణిచి వేయరాదని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళల చదువులకు పెద్దపీట వేయాలన్నారు. మహిళల ఆరోగ్యానికి కుటుంబ సభ్యులు, ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. మహిళల్లో ముఖ్యంగా గృహిణుల్లో చాలామందికి పోషకాహారం లోపం ఎక్కువగా ఉంటుంది అని, ఆరోగ్య సర్వే పేర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా కాలంలో ఎక్కువగా వీరికే నష్టం వాటిల్లిందని.. ఇంట్లో తల్లిదండ్రులు, అత్తమామలుల భర్త పిల్లల పోషణలోనే గృహిణుల జీవితం గడిచిపోతుందన్నారు. దీంతో వారి ఆరోగ్యం క్షీణిస్తుందని బాధను వ్యక్తం చేశారు. చదువుకుని, ఉద్యోగం చేస్తున్న గృహిణుల జీవితాల్లో కూడా అణచివేత, హింసా జరుగుతూనే ఉందని, బాలికలు, మహిళలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. వరల్డ్ కప్ కాంపిటీషన్ లో ఇండియా తరపున ఆడి గెలిచిన ఉమెన్ క్రికెట్ టీమ్ కు కేక్ కటింగ్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్పు ట్రస్ట్ అధినేత ఆర్. సూయజ్, కళాశాల ప్రిన్సిపాల్ ఎ.సుమతి, తదితరులు పాల్గొన్నారు.

## 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

మొదటి పేజి తరువాత
ఈ సందర్భంగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్ల్డ్ తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ఈ సంస్థను సీఎం ఆహ్వానించారు. ముఖ్యంగా అమరావతి, విశాఖపట్నం వంటి నగరాల్లో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా, నియంత్రణ రంగంలో కలిసి పనిచేసేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధనానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి వారికి తెలిపారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు, లక్ష్యాలను ఆయన వారికి వివరించారు.రాష్ట్రానికి వచ్చి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, పెట్టుబడులు పెట్టాలని చంద్రబాబు ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులను కోరారు

## నిరుద్యోగ భృతి ఇవ్వాలి :ఏఐవైఎఫ్

అస్పరి : నవంబర్ 03
నిరుద్యోగులకు నిరుద్యోగ అవకాశాలు కల్పించాలని సోమవారం అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆస్పరి మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ దగ్గర నిరసన కార్యక్రమంచేపట్టారు.కార్యక్రమానికి ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మన్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా వెనుకబడిన జిల్లా ఏదైనా ఉందంటే అది కర్నూలు జిల్లానే అని,నేడు కర్నూలు జిల్లా అభివృద్ధికి ఈ కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం చాలా సిగ్గుచేటు అన్నారు.అందువలన వెనుకబడిన కర్నూల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి 20వేల కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలనీ కర్నూలు జిల్లాలోని వేదవతి గుండ్రేవుల %=ఋా% కుడి కాలువ ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించాలని,మరియు జిల్లాల నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి,అదేవిధంగా ఓర్వకలలో ఏర్పాటు అయ్యే నూతన పరిశ్రమలలో స్థానిక యువతకు 75% ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా %+ూ% తేవాలని అని మరియు ఆలూరులో జింకల పార్కును ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి దస్తగిరి సురేష్ శేఖర్ చందు రామచంద్ర నాగరాజు వంశీ శ్రీను ప్రకాష్ జగన్ తదితరులు పాల్గొన్నారు.



# తాళ్ళరేవులో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘ సమావేశం

తాళ్లరేవు, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 03 : తాళ్లరేవు మండలంలో సోమవారం ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘ సమావేశం పి.సూర్యనారాయణ అధ్యక్షతన స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు పి.సూర్యనారాయణ మాట్లాడుతూ మన సంఘ కార్యక్రమాలు విస్తరించాలని ఈ మధ్య కొంత కుంటు పడిందని తెలిపారు. ఇంకా అక్కడక్కడ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులపై వేధింపులు దాడులు జరుగుతున్నాయని, వాటిని మనం ఐకమత్యంతో ఎదుర్కోవాలని తెలిపారు.



జి.కామరాజు జిహెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులను చిన్న చూపు చూస్తుందని ఉద్యోగులకు రావలసిన పెండింగ్ లో ఉన్న డిఎ వెంటనే విడుదల చేయాలని పి.ఆర్.సి కమిషన్ వేసి వెంటనే ఐఆర్ ప్రకటించాలని, మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం అనిపించుకోవాలని కోరారు. ఎస్.టి.యు జిల్లా అధ్యక్షుడు మోర్తా శ్రీను మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ డీఎస్సీ ప్రకటించాలని, అనేక బ్యాక్లాగ్ పోస్టులు ఖాళీలను నింపాలని కోరారు. ఎం.బాలు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులంతా ఐక్యంగా ఉండాలని నవంబర్ 26న భారతం రాజ్యాంగం దినోత్సవం జరిపించాలని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆశయాలకు అనుగుణంగా మనం ఉండాలని కోరారు. స్థానిక నాయకులు

ఎలిపే నాగేశ్వరరావు మాస్టర్ సంఘీభావం తెలిపారు. సంఘ పటిష్టతకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

ప్రస్తుతం ఉన్న కార్యవర్గానికి సహకారంగా ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. దానికి ఎంపీపీ ఎన్.శ్రీను, ఎస్.పెద్ద గోవలంక, ఝాన్సీ, సి.హెచ్.సి తాళ్లరేవు, టి.మీరా సాహెబ్ సిఆర్పి, కే.శ్రీనివాస్ సిఆర్పి, జి.సుబ్రహ్మణ్యం డ్రాయింగ్ జడ్పీ.హెచ్.ఎస్ పి.మల్లవరంలను ఆర్గనైజింగ్ కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి కే.వెంకటరమణ, పంతగడ అప్పారావు, కే.శ్రీనివాస్, జి.సుబ్రహ్మణ్యం, టి.మీరా సాహెబ్, ఎం.ఝాన్సీ, కే.కరుణ, ఎన్.శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# పారిశ్రామికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుంది

**- చిన్నపరిశ్రమల స్థాపనకు తోడ్పాటు అందిస్తాం**

**- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

కొత్తపేట, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 03 : ఆలమూరు మండలం చెముడులంకలో

స్థానికంగా లభ్యమయ్యే వనరులను సద్వినియోగం చేసుకుని పరిశ్రమల స్థాపనపై యువత, మహిళలు దృష్టి సారించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆలమూరు మండలం చెముడులంకలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ అవగాహనా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ సాయి జయచంద్ర, ఇండస్ట్రియల్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎమ్ఈ జోనల్ మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ బ్యాంక్ మేనేజర్ స్వామి నాయుడు, ఎంపీడీవో రాజు, ఎమ్మార్వో ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఇటీవల మొంథా తుఫాను సహాయక చర్యల్లో విశేష సేవలందించినందుకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న ఎమ్మెల్యే బండారును ఆలమూరు ఎంపీడీవో రాజు ఆధ్వర్యంలో






అధికారులు ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయరంగంతో పాటు గ్రామీణ యువత, మహిళలు పారిశ్రామికాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. కొబ్బరి, అరటి వంటి పంటల ఉప ఉత్పత్తులతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ముడిసరుకు సమృద్ధిగా లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను విస్తృతంగా ప్రోత్సహిస్తుందని చెప్పారు. గతంలో మహిళలకు పరిశ్రమల స్థాపనలో అవకాశాలు తక్కువగా ఉన్నా, ఇప్పుడు మగవారికన్నా అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ విజేతగా నిలవడం ఇందుకు నిదర్శనమని అన్నారు. డ్వాక్రా గ్రూపులతో పాటు మహిళలు చిన్నపరిశ్రమల స్థాపనపై కూడా ఆలోచించాలని సూచించారు. యువత తమ కాళ్లపై తాము నిలబడేందుకు స్వయం ఉపాధి పథకాలు దోహదం చేస్తాయని తెలిపారు. సొంత స్థలాలు ఉన్నవారికి పరిశ్రమల స్థాపనకు శిక్షణ, రుణ సహాయం అందించడంతో పాటు స్థలంలేని ఔత్సాహికుల కోసం ప్రభుత్వం షెడ్లు ఏర్పాటు చేసి పరిశ్రమలకు కేటాయించే ఆలోచనలో ఉందని చెప్పారు. రావులపాలెంలో ఎంఎస్ఎంఈ అవగాహన మరియు సహకారం కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే బండారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంది అవార్డు అందుకున్న కళ్యాణ్ రాజా కరుటూరి (జూనియర్ పవన్)

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 03 : స్వాతి ఆర్ట్స్ క్రియేషన్స్ ఫౌండర్ చైర్మన్ అయినా గిరిరాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సత్యసాయి నిగమంలో జరిగిన స్వాతి 30 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సిల్వర్ స్క్రీన్ సినిమా టీవీ కళాకారులకు బంగారు నంది అవార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమము అంగరంగ వైభవంగా సినీ, రాజకీయ ప్రముఖుల సమక్షంలో జరిగింది. ఎంతో ప్రతిష్టాత్మక నంది అవార్డును కళ్యాణ్ రాజా కరుటూరి (జూనియర్ పవన్) అందించారు. తెలుగు రెండు రాష్ట్రాల్లో అంచలంచెలుగా ఎదుగుతూ తెలుగు వారి ప్రేమ అభిమానం సంపాదించుకుంటున్న కళ్యాణ్ రాజా కరుటూరి స్వాతి ఆర్ట్స్ ఫౌండర్ చైర్మన్ గిరిరాజు, బి.యన్.రెడ్డి ఫిలిమ్స్ అధినేత బి.యన్ రెడ్డి ఆధ్వర్యంలో నంది అవార్డుల కార్యక్రమంలో పాల్గొని, సినీ, టీవీ, రాజకీయ ప్రముఖులు చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకోవడం తనకు కలిగిన దక్కిన అరుదైన అదృష్టంపవన్ కళ్యాణ్ రూపం రావడం నా పూర్వజన సుకృతమన్నారు. ఈ సందర్భంగా గిరిరాజు మరియు బి.ఎన్ ఫిలిమ్స్ అధినేత బి.యన్ రెడ్డికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. శతాబ్ది టౌన్ షిప్ అధినేత శ్రీనివాస్ రెడ్డి, ఆకృతి ఇన్ఫ్రా ఎల్.వి.శేషు, దేవి జ్యువెలర్స్ గౌతమ్




లకు ఈ కార్యక్రమం స్పాన్సర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జూనియర్ పవన్ కళ్యాణ్ గా ఈ నంది అవార్డు పొందటం నా జన్మ సుకృతమైందని భావిస్తున్నానని తెలిపారు. బి.యన్ రెడ్డి, గిరిరాజు, బుతురాగాలు నటులు అశోక్ కుమార్, దర్శకులు రేలంగి నరసింహారావు, శతాబ్ది టౌన్ షిప్ అధినేత కె.శ్రీనివాస్ రెడ్డి, ఆకృతి ఇన్ఫ్రా ఎల్.వి.శేషు, దేవి జువెలర్స్ గౌతమ్ ల చేతులలో మీద నంది అవార్డు జూనియర్ పవన్ కళ్యాణ్ రాజా కరటూరి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నటులు అజయ్ గోష్, సమీర్, జ్యోతి, జబర్దస్త్ చిట్టిబాబు, గడ్డం నవీన్, రచ్చ రవి, బుతురాగాలు అశోకురావు, తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజంతం చేశారు.

# విద్యార్థుల దగ్గర నుండి వసూలు చేసిన డబ్బులను తక్షణమే తిరిగి చెల్లించాలి.-ఎస్ఎఫ్ఐ

ఎమ్మిగనూరు నవంబర్ 0 3 సింహగర్జన ప్రతినిధి,న్యూస్ ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అక్రమ రుసుము వసూళ్లను చేయటాన్ని ఖండిస్తూ సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మిగనూరు మార్చని సోమప్ప పాఠశాలలో ఆ పాఠశాలలో సుమారు 3,600 మంది విద్యార్థినీలు చదువుకుంటుండగా, ఈ విద్యా సంవత్సరం (2025,26)లో కొత్తగా చేరిన 850 మంది విద్యార్థినీల దగ్గర ప్రతి ఒక్కరి వద్ద నుంచి రూ.150 చొప్పున ఎలాంటి రశీదు లేకుండా వసూలు చేయడం, అలాగే గత సంవత్సరం (2024%-%25)లో 10వ తరగతి పూర్తి చేసుకున్న 700 మంది విద్యార్థుల వద్ద నుంచి బదిలీ సర్టిఫికెట్ (టిసి) ఇచ్చే పేరుతో రూ.100 చొప్పున మొత్తం రూ.1,97,500 వసూలు చేయడం అత్యంత అన్యాయం అన్నారు. ఒకవైపు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ప్రభుత్వ బడుల మెయింటెనెన్స్ కోసం అంటూ తల్లికి వందనంలో 2వేల రూపాయలు కోతవిదిస్తే మరి ఇక్కడ మాత్రంమెయింటెనెన్స్ పేరుతో చదువుకోడానికి వచ్చిన పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులపై ఈ విధంగా ఆర్థిక భారం మోపడంఅప్రజాస్వామికమని, విద్యా హక్కును దెబ్బతీసే చర్య అని వారు తీవ్రంగా విమర్శించారు. తక్షణమే విద్యార్థుల వద్ద నుంచి వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని, ప్రధానోపాధ్యాయుడు కె. కృష్ణమూర్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. లేని పక్షంలో విద్యార్థులతో కలసి ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీవాసులు, అమర్, అంజి పాల్గొన్నారు









# రాయుడు గంగాధర్‌ని పరామర్శించిన సంఘ నాయకులు

తాళ్లరేవు, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 03 : తాళ్ళరేవు మండలం ఎంపీపీ రాయుడు సునీత భర్త గంగాధర్ అనారోగ్య కారణంగా కొన్ని రోజులు ఆసుపత్రిలో ఉండి వైద్యం అనంతరం ఆరోగ్యం కుదుటపడిన తరువాత ఈరోజు సునీతతో కార్యాలయమునకు వచ్చిన గంగాధర్ ని ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు పి.సూర్యనారాయణ, ఎం.బాలసుబ్రమణ్యం, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎలిపే నాగేశ్వరరావు, ప్రజాసంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కమిడి శ్రీనివాస్, దళిత సంఘ నాయకులు నల్లి ఈశ్వరరావు, తదితరులు ఆయనను పరామర్శించి, ఆరోగ్య విషయం అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఎలిపే నాగేశ్వరరావు గంగాధర్ తో మాట్లాడుతూ అధైర్యమే అనారోగ్యం ధైర్యమే ఆరోగ్యమని, ధైర్యంగా ఉండాలని పాజిటివ్గా ఆలోచించాలని ఆధ్యాత్మిక గ్రంథములు చదువుతూ.. డాక్టరు సలహాలు పాటిస్తూ ప్రశాంత జీవనం గడపడం ద్వారా ఆరోగ్యం కుదుటపడుతుందని హితవు పలికారు. వచ్చిన వారంతా ఆయనకు ధైర్యం చెప్పి ఆనందంగా గడపాలని తెలిపారు.

# అధికార చేతులు తడితేనే పనులు


**- విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు**



ఉమ్మడి మెదక్ జిల్లా, సింహగర్జన ప్రతినిధి , నవంబర్ 03 : అమాయక ప్రజల పంట చేనులను అక్రమార్కులు తవ్వేస్తున్న సంఘటన టేక్మాల్ మండలం పరిధిలోగల కాదులూరు శివారులో జరుగుతుంది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడంలేదు. ఇలా ఎందుకు తవ్వుతున్నారని అడిగితే నా ఇష్టమని ఎదురు జవాబు చెబుతున్నారు అక్రమార్కులు. మేము అధికారులకు మామూలు ఇస్తున్నాం...! అందుకే మేము తవ్వకాలు జరుపుతున్నామని ఎదురు ప్రశ్నిస్తున్నారు. ఇలా అధికారుల పనితీరుపై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా యంత్రాంగాన్ని, జిల్లా ఎస్పీని ప్రజలు కోరుతున్నారు.

# రెండు నెలల కావస్తున్న సమస్య పట్టించుకోని పాడా అధికారులు

**- బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఖండవల్లి లోవరాజు**




పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 03 : సోమవారం పిఠాపురంలో పాడా కార్యక్రమంలో ప్రజా పిర్యాదుల స్వీకరణలో భాగంగా దార సోమరాజు అనే వ్యక్తి గత సుమారు 20 సం.ఎరాలు నుండి కాకినాడ రోడ్డు గట్ల వీధి వద్ద చిన్న బడ్డీకొట్టు నడుపుకుంటూ దంపతులు జీవనం సాగిస్తున్నారు. అయితే కొంతమంది బయట వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తూ వాళ్లపై కుట్రపన్ని ఆ బడ్డీకొట్టును తీసెయ్యాలని చూస్తున్నారు. దీనిపై బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు కాకినాడ జిలా సెక్రెటరీ ఖండవల్లి లోవరాజు గత 2 నెలలుగా అధికారులకి చెప్పుకుంటున్న ఏ ఒక్క అధికారి తమకు న్యాయం చేయటంలేదు అని వాపోయారు. అయితే ఈ సమస్య మీద ఆల్రెడీ మున్సిపల్ అధికారులు పరిశీలించి, అక్కడ బడ్డీకొట్టు నిర్వహిస్తున్న స్థలంలో రైతులకి ఎటువంటి ఇబ్బంది లేదు అని నిర్ధారించి ఆ బడ్డీకొట్టుకి పన్ను కూడా విధించారు. ఈ దంపతులను ఆదుకున్నారు. కానీ కొంతమంది భూస్వాములు మాటలు ఆలకించి ఇరిగిషన్ డిపార్ట్మెంట్ వారు ఆ బడ్డీకొట్టుకి కరెంట్ మీటర్ ఆపేశారు. కావున అధికారులు దీనిపై సమగ్ర విచారణ జరిపి వారి మీటర్ వారికి ఇప్పించాలని, ఆ దంపతులకి న్యాయం చెయ్యాలని పిర్యాదులో కోరారు. లేని పక్షంలో బహుజన సమాజ్ పార్టీ బాధితుల తరుపున ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఖండవల్లి లోవరాజు హెచ్చరించారు.?

# ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతి

చేవెళ్ల, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 03: రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు మరణించారు. తాండూరుకు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కూతుళ్లు నందిని (డిగ్రీ ఫస్టియర్), సాయిప్రియ (డిగ్రీ థర్డ్ ఇయర్), తనూష (ఎంబీఏ) హైదరాబాద్లో చదువుతున్నారు. ఇటీవల బంధువుల పెళ్లి ఉండటంతో సొంతూరుకు వచ్చారు. సోమవారం తెల్లవారుజామున తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా బస్సు ప్రమాదం జరిగి మృతి చెందారు.







నటి వేదిక ఎప్పుడు తన బోల్డ్ అందాలతో ఫాలోవర్స్ ని ఆకట్టుకునే పనిలోనే ఉంటుంది. అలా తాజాగా వేదిక సముద్రం వ్యూతో ఉన్న అందాలతో కుర్రకారుకి వలవేస్తోంది. ఈ మధ్యకాలంలో వేదిక ఎక్కువగా వెకేషన్ లోనే సందడి చేస్తోంది.రీసెంట్ గా వేదిక ఇన్స్టా ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అందులో ఎక్కువగా సముద్రం, బీచ్ ఫోటోలే కనిపిస్తున్నాయి. తాజాగా వేదిక ఏజియన్ సముద్రం ఒడ్డున కూర్చున్న ఓ బికినీ ఫోటోని షేర్ చేసుకుంది. వైట్ కలర్ డ్రెస్ లో వేదిక తన అందాలతో కుర్రకారుకి గత్తర లేపుతోంది. ప్రస్తుతం వేదిక తన సోషల్ మీడియాలో షేర్ చేసిన ఆ ఒక్క ఫోటో ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఈ ఫోటోలో వేదిక ఆత్మవిశ్వాసం ఆమె ఫిట్నెస్ చాలా క్లియర్ గా కనిపిస్తోంది.


**బీచ్ ఒడ్డున గ్లామర్‌తో ఆకట్టుకుంటున్న వేదిక!**

అలా తాజాగా సముద్రం ఒడ్డున కూర్చున్న వేదిక ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అయితే ఈ ఫోటోకి క్యాప్షన్ గా "సూర్యుడు నా ఏకైక ఫిల్టర్" అని రాసుకొచ్చింది.. ప్రస్తుతం వేదిక గ్రీక్ వెకేషన్ లో ఉన్నట్టు అర్థమవుతుంది. రీసెంట్ గానే ఆమె మాల్దీవులకి వెకేషన్ కి వెళ్ళిన ఫోటోలను పంచుకుంది. వేదిక సినిమాలు, పర్సనల్ విషయానికి వస్తే.. మహారాష్ట్రకు చెందిన వేదిక లండన్ లో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లో ఎం.ఎస్.సి పూర్తి చేసి సినిమాల మీద ఉన్న ఇంట్రెస్ట్ తో ఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇచ్చింది. అలా మొదట వేదిక కాలేజ్ డేస్ లో ఉన్నప్పుడు ఒక వీడియో ఆల్బమ్ చేసింది. ఆ ఆల్బమ్ ద్వారా వేదికకి తమిళ సినిమాలో ఆఫర్ వచ్చింది. అలా తమిళంలో మద్రాసి,ముని సినిమాల ద్వారా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గర అయింది.ముఖ్యంగా రాఘవా లారెన్స్ నటించిన ముని మూవీకి తెలుగులో కూడా మంచి ఆదరణ లభించింది. అలా తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరైందితమిళ,కన్నడ,మలయాళ, తెలుగు భాషల్లో రాణిస్తున్న వేదిక టాలీవుడ్లో ముని, విజయదశమి,దగ్గరగా దూరంగా,బాణం, రూలర్, ఫియర్,రజాకర్ వంటి సినిమాల్లో నటించింది. అలాగే ఈమె తమిళంలో నటించే చాలా సినిమాలు తెలుగులో కూడా డబ్ అయ్యాయి. ఈ ఏడాది వేదిక గణా అనే కన్నడ మూవీ తో పాటు గజానా అనే తమిళ సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించింది. టాలీవుడ్ లో ఆది సాయికుమార్ హీరోగా నటించిన జంగిల్ అనే మూవీలో కూడా వేదిక నటించింది. ఈ మూవీ విడుదలకు సిద్ధంగా ఉంది. అలాగే తమిళంలో వేదిక నటించిన వినోదన్ మూవీ కూడా షూటింగ్ పూర్తయ్యి విడుదలకు సిద్ధంగా ఉంది.

# ఈ కప్ వెనుక నాలుగేళ్ల ప్రణాళిక ఉంది: మిథాలీ రాజ్

## సమాన మ్యాచ్ ఫీజులు, డబ్ల్యూపీఎల్ వంటివి కీలక మలుపులని ప్రశంస
## ఐసీసీ ప్రైజ్ మనీని నాలుగు రెట్లు పెంచడం గొప్ప పరిణామమని వ్యాఖ్య

"కలలకు రెక్కలు తొడిగితే, అవి కచ్చితంగా నిజమవుతాయనడానికి నిన్న రాత్రి జరిగిన సంఘటనే నిదర్శనం. అమ్మాయిలు అద్భుతంగా ఆడారు, కానీ ఈ చారిత్రక విజయం వెనుక ఉన్న మద్దతును మనం గుర్తించాలి. ఇది ఒక్కరోజులో వచ్చింది కాదు, నాలుగేళ్ల పక్కా ప్రణాళిక, నమ్మకం దీనికి పునాది" అని భారత మహిళా క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ అన్నారు. భారత మహిళల జట్టు చారిత్రక విజయం సాధించిన నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, ఈ గెలుపునకు బీసీసీఐ వేసిన బలమైన పునాదే కారణమని అభిప్రాయపడ్డారు.జై షా బీసీసీఐ కార్యదర్శిగా ఉన్న సమయంలో మహిళల క్రికెట్ స్వరూపాన్నే మార్చేసే కొన్ని కీలక సంస్కరణలు ప్రవేశపెట్టారని మిథాలీ గుర్తుచేశారు. "పురుషులతో సమానంగా మహిళలకు మ్యాచ్ ఫీజులు ఇవ్వడం, మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ప్రారంభించడం, దేశీయ క్రికెట్ నిర్మాణాన్ని పటిష్టం చేయడం వంటివి మహిళల క్రికెట్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాయి. వీటితో పాటు ఇండియా-ఏ జట్లకు విదేశీ పర్యటనలు, అండర్-19 స్థాయిలో బలమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం వంటివి ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారిణులు వెలుగులోకి రావడానికి దోహదపడ్డాయి. ఈ చర్యలే నేటి విజయానికి పునాది రాళ్లుగా నిలిచాయి" అని ఆమె వివరించారు.అంతర్జాతీయ స్థాయిలో కూడా మహిళల క్రికెట్‌కు ప్రాధాన్యత పెరగడంపై మిథాలీ హర్షం వ్యక్తం చేశారు. "ఇప్పుడు ఐసీసీ కూడా మహిళల క్రికెట్‌ను మరింత ముందుకు తీసుకెళుతోంది. మన దేశంలోనే ప్రపంచ కప్ నిర్వహించడం, ప్రైజ్ మనీని ఏకంగా 13.88 మిలియన్ డాలర్లకు (దాదాపు రూ. 115 కోట్లు) పెంచడం గొప్ప విషయం. ఇది గతంతో పోలిస్తే నాలుగు రెట్లు అధికం. ఈ పరిణామం మహిళల క్రికెట్ ఎంతగా అభివృద్ధి చెందిందో స్పష్టం చేస్తోంది" అని పేర్కొన్నారు.చివరగా, ఈ విజయం యువ క్రీడాకారిణులకు స్ఫూర్తిగా నిలుస్తుందని మిథాలీ అన్నారు. "భారత జెర్సీ ధరించి దేశానికి ప్రాతినిధ్యం వహించాలని



కలలు కనే ప్రతి యువతికి అండగా నిలిచే వారికి ఇది ఒక నిర్ణయాత్మకమైన, గర్వకారణమైన క్షణం. కలలకు సరైన మద్దతు లభించినప్పుడు అవి ఎలా సాకారమవుతాయో చెప్పడానికి ఈ గెలుపే గొప్ప ఉదాహరణ" అంటూ ఆమె తన అభిప్రాయాన్ని పంచుకున్నారు








'మల్లేశం' సినిమాతో తెలుగు తెరకు పరిచయమై, 'వకీల్ సాబ్'తో యూత్లో మంచి క్రేజ్ సంపాదించుకుంది అనన్య నాగళ్ల. ఈ తెలుగమ్మాయి తన నటనతోనే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామరస్ ఫొటోషూట్లతోనూ తరచుగా వార్తల్లో నిలుస్తోంది. అచ్చమైన తెలుగింటి అమ్మాయిలా కనిపించే అనన్య, ఈ మధ్య కాలంలో తన ఇమేజ్కు భిన్నంగా స్టైలిష్ లుక్స్తో ఆకట్టుకుంటోంది. లేటెస్ట్ గా అనన్య పోస్ట్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. ఎరుపు రంగు షార్ట్ డ్రెస్లో ఈ బ్యూటీ అల్ట్రా మోడ్రన్గా కనిపిస్తోంది. ఒక ఫొటోలో ఐస్క్రీమ్ తింటూ, మరో ఫొటోలో స్టైలిష్గా నడుస్తూ, ఇంకో ఫొటోలో కేఫ్లో కూర్చుని.. ఇలా భిన్నమైన పోజులతో ఫ్యాన్స్ను కట్టిపడేసింది. ఈ ఫొటోలలో ఆమె, స్టైల్కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ప్రియదర్శి హీరోగా నటించిన 'మల్లేశం' చిత్రంతో అనన్య నాగళ్ల ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. తొలి సినిమాలోనే తన సహజమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత 'ప్లే బ్యాక్' వంటి చిత్రాల్లో నటించినా, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'వకీల్ సాబ్'లో కీలక పాత్ర పోషించి.. ఒక్కసారిగా అందరి దృష్టినీ ఆకర్షించింది. ఈ సినిమా ఆమెకు మంచి బ్రేక్ ఇచ్చింది. 'వకీల్ సాబ్' తర్వాత అనన్యకు వరుస అవకాశాలు వస్తున్నాయి. అయితే, ఈ బ్యూటీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇటీవల 'తంత్ర' వంటి హారర్ చిత్రంలోనూ నటించి మెప్పించింది. ఒకవైపు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలు చేస్తూనే, మరోవైపు గ్లామర్ రోల్స్కు కూడా తాను సిద్ధమేనని సోషల్ మీడియా ద్వారా సంకేతాలు ఇస్తోంది. ప్రస్తుతం మంచి కథల కోసం ఎదురుచూస్తోంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, అనన్య సోషల్ మీడియాలో మాత్రం చాలా చురుగ్గా ఉంటుంది. ట్రెడిషనల్ లుక్స్తో పాటు, ఇలాంటి స్టైలిష్ ఫొటోషూట్లను కూడా పంచుకుంటూ తన ఫాలోవర్స్ను ఎంటర్టైన్ చేస్తోంది. గ్లామర్లోనూ ఏ హీరోయిన్కు తీసిపోనని నిరూపిస్తూ, ఇండస్ట్రీలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం కోసం గట్టిగా ప్రయత్నిస్తోంది

**పొట్టి డ్రెస్సులో అనన్య.. చూపు తిప్పుకోలేని అందం!**



Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com